*Await our*

*forthcoming*

*Pictures*

•

So This is India ...

•

**PARAMANANDAYA**

**'12'**

**SISHYULU**

శ్రీ ఛత్రపతి వారి

ప్రథమ కానుక

# రాధిక

దైరక్షన్

ఎ.పి.టి. స



# తారాగణం

| | |
|---|---|
| పద్మనాభరావు | శ్రీమతి బాలసరస్వతి |
| రామకృష్ణశాస్త్రి | ,, డి. కోటిరత్నం |
| రఘురామయ్య | ,, సుందరమ్మ |
| కె. రామమూర్తి | ,, టి. చెంచురత్నం |
| కె. నరసింహారావు | ,, భారతీదేవి |
| రఘుపతి | ,, జేబీ గిరిబాల |
| బాలకృష్ణ | శ్రీమతి బాలసరస్వతి (సురభి) |
| లక్ష్మీకాంతం | ,, నాగరత్నం |
| సోమయాజులు | ,, ప్రభావతి |
| | ,, కృష్ణకుమారి |

మ్యూజిక్ డైరెక్టర్:

## యస్. హనుమంతరావు

ప్రొడక్షన్ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్: కె. పార్థసారథి నాయుడు

ప్రొడక్షన్ మేనేజరు: వి. యస్. బ్రహ్మం

అసిస్టెంట్లు: మంగరాజు, & బాలకృష్ణ

# రాధిక

## కథాసంగ్రహం

శ్రీ మహావిష్ణువు, లక్ష్మీదేవి గోలోకములో రాధాకృష్ణుల రూపములతో వుంటారు. ఒకనాడు విరజ అనే చెలికత్తె కృష్ణుని మోహదృష్టులతో చూడగా రాధాదేవి యీర్ష్యపొంది కోపంతో విరజను నదీరూపము వహించమని శపిస్తుంది. తన సర్వాత్మకత్మ మెరుంగక నిష్కారణముగా విరజను శపించినందుకు కృష్ణుడు కోపించి భూమిపైబడి యీర్ష్యచేతనే దుఃఖింపుమని రాధను శపిస్తాడు. రాధ శిశువుగా భూమిపైబడి నందుని పినతండ్రియగు వృషభానునికి దొరకుతుంది. ఆమెయే వృషభానుని కూతురు రాధిక.

పండ్రెండేండ్ల బాలకృష్ణుణ్ణి మానవమాత్రునిగా దలంచి రాధిక ప్రేమిస్తుంది. పసిబాలుడైన కృష్ణుడు, గోపిక లెవ్వరిచెంత జేరినా యీర్ష్యతో రాధిక సహించలేదు. క్రమముగా కృష్ణుడు గోపికలతో నొనర్చు లీలలు చూచి సహించలేక బాలకృష్ణుని పొంది ఆనందిస్తుంది.

కృష్ణుడు రాధికకు నిజమైన ప్రేమతత్వము బోధింపదలంచి తాను గోపికల యిండ్లలో దూరుతున్నట్లు నటిస్తాడు. రాధిక యీర్ష్యతో దుఃఖించి కృష్ణుని తప్పులు ప్రత్యక్షముగా నిరూపించ నిశ్చయించుకుంటుంది. బృందావనిలో శరత్కాలమున చంద్రోత్సవాలు జరుగుతూవుండగా రాధిక బృందావనికి వస్తుంది. కృష్ణుడు ఒక గోపిక కౌగిటిలో వుండగా రాధిక చూచి పట్టరాని యీర్ష్యతో ఆ గోపికను యీడ్చివేస్తుంది. కృష్ణుడు అనేక గోపికాంగనల కౌగిళ్లలో కనిపించి తన విశ్వరూపము రాధికకు చూపి ప్రేమతత్వ ముపదేశిస్తాడు.

రాధిక కృష్ణుణ్ణి సర్వదా తనచెంత నిలుపుకునే పాఠ ముపదేశింపుమని కోరుతుంది. కృష్ణుడు తన సాన్నిధ్యము సర్వదా మరువనప్పుడు సర్వదా ఆమె చెంతనే వుంటానంటాడు. రాధిక సంతోషిస్తుంది. రాధికా కృష్ణులు ఆనందముగా బృందావనిలో విహరిస్తూంటారు.

ఒకనాడు అక్రూరుడు కృష్ణుణ్ణి మధురకు తీసుకుపోయినట్టు రాధికకు తెలుస్తుంది. రాధిక కృష్ణ సాన్నిధ్యము మరచి కృష్ణుని కానక కృష్ణుని యెడబాటు సహించలేక మధురకు బయలుదేరి రాక్షస నిర్మితమైన మాయామధుర జేరి రాక్షస బాధలకు గురియౌతుంది.

కృష్ణుడు నిజమైన మధురలో కుబ్జ యింటిలో ఆతిథ్యమంది భోజనపాత్రలో రాధికస్థితి గమనించి ఆపళ్లెరం విసిరివేస్తాడు. అదిచక్రమై రాధికారక్షణార్థంపోతుంది. రాధిక రక్షింపబడుతుందా ? కృష్ణుణ్ణి కలుసుకొంటుందా ? తెరమీదచూడండి !

గోపబాలకులు:

ఓ చిన్నదానా ఓ చిన్నదానా
నిలిచిమాటాడితే సొమ్మేమిపోవునే ॥
కన్నుల కాటుక పెదవుల లత్తుక
నీ చిరిచిరి చెక్కులమీద చిన్నచుక్కేమిటే
నీ జిలిబిలి బుగ్గలమీద చిన్నచుక్కేమిటే ॥
కొప్పున పువ్వులు పాపిట పిందెలు
నీ తలలోన తలచేటి తలపుల వేమిటే ॥

గోపికలు గోపబాలురు:

మెళ్లో ముత్యాలపేరు ముద్దుగుమ్మా
బంగారుబొమ్మా యెలమావికొమ్మా
యేమే నీ పేరేమిటే నీ ఊరేమిటే నీ వారెవ్వరే ॥
దారికడ్డులే ఓరి పిల్లోడా
యెందుకు నా పేరెందుకు నా ఊరెందుకు నావారెందుకు
జారుకొప్పులో జాజిపువ్వులు ॥

గోపికలు:

1. నాలుగుసొమ్ములిచ్చేడే నత్తుకాడ తెచ్చేడె
నాకేయిచ్చేడే నాయుడు ఓలె
చూపులకు తీపులకు పలుకులకు కులుకులకు ఆటలకు పాటలకు
నన్నే వలచేడే నాయుడు అబ్బ
చూడచక్కని సుబ్బారాయుడు ॥
2. అయిదు సొమ్ములిచ్చేడే అత్తరవులు తెచ్చేడే
నాకే యిచ్చేడే నాయుడు ఓలె
వలపులకు మెలపులకు తళుకులకు బెళుకులకు నగవులకు బిగువులకు
నన్నే వలచేడే నాయుడు అబ్బ
చూడచక్కని సుబ్బారాయుడు ॥
3. పదిసొమ్ము లిచ్చేడే పట్టుచీర తెచ్చేడే
నాకే యిచ్చేడే నాయుడు ఓలె
యింపులకు సొంపులకు వన్నెలకు చిన్నెలకు ఒప్పులకు తిప్పులకు
నన్నే వలచేడే నాయుడు అబ్బ
చూడచక్కని సుబ్బారాయుడు ॥

గోపకులు—గోపికలు:

1. చిలకలూరు చీరంపెనే చిన్నదాన చిన్నదాన చీరకట్టి చిన్నగరాయే ॥
చీరమంచిదెకాని మూర కొంచెమురా
ఆ చీరకడితె సిగ్గేస్తదోయి నాయుడ
ఆ చీరకడితె సిగ్గేస్తది ॥
2. రాసపల్లి రైకంపెనే పిల్లదాన పిల్లదాన రైకకట్టి రాతిరిరాయే ॥
రైక మంచిదెకాని రంగు చాలదురా
ఆ రైక కడితె లజ్జౌతాదోయి నాయుడ
ఆ రైక కడితె లజ్జౌతాది ॥
3. మంచిసెబ్బర మాటంపెనే ముద్దరాల ముద్దరాల మాటవిని మనువుకిరాయే
మాట మంచిదెగాని వాటముకాదురా
మోమాటపడితె మాటొస్తాదోయి నాయుడ
మోమాటపడితె మాటొస్తాది ॥

నారద:

పరమకృపాకరునిన్ భజింతున్ భావమునందెపుడున్ పరాత్పరు ॥
నిరుపమ బ్రహ్మానందముతోనే
నీరజదళనేత్రున్ భజింతున్ భావమునందెపుడున్ పరాత్పరు ॥
పాహిపాహిమాం పాపవిభంజన దేహిదేహి దర్శనము ప్రభోయని
దీనజనావనునిన్ స్మరింతున్ భావమునందెపుడున్ పరాత్పరు ॥

కృష్ణ:

ఉ॥ నేరములేనిదే అనుగు నెచ్చెలి నూరక నొవ్వనాడగా
నోరెటువచ్చె కేవల మనుష్య సతింబలె నుచ్చరించి నీ
వేరహిమాలి నన్ను పరమేశ్వరు నేరవ యేనియింక నె
వ్వార లెఱుంగ నేర్తు రతివా! యిటు చుల్కని కార్యమొప్పునే ॥

రాధిక—కృష్ణ:

1. బాలకృష్ణరారా! గోపాలకృష్ణరారా
మీగడ వెన్నదాచేనురా
వేగమె తినిపోరా అనురాగము చెలువారా ॥

2. రాధికా ప్రాణాధికా
నిన్నుగనక నీ వెన్నతినక
నిలువదు నా మనసు యీ నిజము నీకె తెలుసు
రాధికా కృష్ణ రాధికా కృష్ణ
రాధికా కృష్ణ రారా కూర్చోరా ॥

3. మిసిమికావాలా నీకు మీగడ కావాలా
కృష్ణ మిసిమీమీగడ మించిన తీయని......కావాలా ॥

రాధిక:

చిన్నికృష్ణు డెందున్నాడో ఉన్నచోట ఉండడిదేమో
తిన్ననైన జాడలపోడే ఎన్ని నేర్చినాడే నేడు ॥

రాధా — కృష్ణ:

రాధా - కృష్ణ ప్రేమలీల మనగాధా
ప్రేమస్వరూపము మన మేకాదా విశ్వవినోద విలాసమె ప్రేమ
విశ్వాధారమె ప్రేమా యీ మాయామోహాతీతమె ప్రేమ
మాయామోహనమా ప్రేమ
ప్రేమతత్వమును ప్రతిపాదించిన గురుత్వమంతా మనదేకాదా ॥

గోలోక సుందరులు:

రాధాకృష్ణులారా రారె వనవిహార సమయముకూరె
మధువనంబు స్వాగతమని చీరె నవవసంత మలరారె ॥

కపిలుడు:

ఇంటపుట్టిన బోడియెద్దో యెంకటసామి చూడబోతే యెంతోముద్దు ॥
తిండికాడలేదు హద్దో యెంకటసామి బండికడితే ఉత్తమొద్దు ॥
అత్తగారు చమతకారో యెంకటసామి కోడలేమో మాయదారి ॥
అత్తకోడలు తగులుకుంటే యెంకటసామి అడవి మండినట్టు మంటే ॥
కొమ్మనున్నయి నిమ్మపళ్లో యెంకటసామి పళ్లమీదే ఉన్నయి కళ్లు ॥
సెట్టునిండా సెడ్డముల్లో యెంకటసామి సేరబోతే ఒణుకు ఒళ్లు ॥

గోపబాలుడు:

ఓలె మా మామయకి నీమీద ప్రేమ నీకు చీకటడ్డాక నీలాటి రేవులేమె
ఓలోలె అచ్చప్ప నీ మొగుడు చోడిపప్ప పొద్దోతె కొప్పునిండ పూలదండలేమే ॥

రాధిక:

ఏమిటో యీ ప్రకృతి ఎరుకపడ దేమిగతి ॥

1. పసరు లేపిందెకే పరువ ముదయించునా
వసవల్పు బాలునకె రసికత్వ మొదవునా ॥

2. ఊహరానున్న యీ సాహసము లెందుకో
మోహమే నా సందేహ మిదియేమొ ॥

3. ఎన్ని చెయ్యులు నేర్చె చిన్నికృష్ణుడు నేడు
ఎన్నాళ్లు కాయునో యేమిచేయునో ॥

రాధిక:

నాకేమి నాకేమి ఆనందము కాకేమి ॥
బృందావని నాదే కాళిందీనది నాదే
అందమంతా నాదే ఆనందమంతా నాదే ॥
గొంతుచించుకొని వసంతకోకిల కోయనికూస్తే నేమీ
చందమామా చుక్కలతో నను చూచి నవ్వితే నేమి
భయమేమి అభయ మొసగె నాకేమి ॥

నృత్యగీతం:

1. ఓ మామా నిన్నేనిన్నే మామ నిన్నేనిన్నే
హేమామ నిన్నేనిన్నే మామ నిన్నేనిన్నే
మామామ మామమామ నిన్నేనిన్నే
ఓమామ చందమామ నన్నేలుకోరాదా
నామీదజాలిలేదా యేలుకోరాదా
నన్నేలుకోరాదా నిన్నేనిన్నే మామ నిన్నేనిన్నే
యీరేయి ఓపాలి రావోయి
నాకెవరులేరోయి నిన్నేనిన్నే మామనిన్నేనిన్నే

2. నే సక్కనిదాననోయి నేనొక్కతె నున్నానోయి
నేచిక్కితినీ రేయి నాపక్కకిరావోయి ॥

3. వలచివచ్చినపిల్లదానరా
చిన్నపిల్లదానరా నే నినువిడిచి నిలువలేనురా ॥

నారద:

గీ॥ బాలకులు కండ్లుకట్ట నీలీల మెరయ
సర్వసాక్షివి యంధుని సరణినిపుడు

వెదకుచుంటివీ బుడుతల వింతగాను
భక్తులన నెంత ప్రేమ గోపాలదేవ!

ృష్ణ:

సీ॥ కలశకల్లోలినీ కల్లోలమాలికా గతవాతపోత సంతతులకన్న
మహనీయ మునిజనమానస పరిఫుల్ల తోయజగంధ బంధురతకన్న
శ్రీకాంతత మంగళాకర ప్రేమార్ద్ర విమల లక్ష్మీకటాక్షములకన్న
సత్యశౌచకృపాఢ్య సద్ధర్మవేద విజ్ఞానమార్గ విహార సరణికన్న
గీ॥ నాకు ప్రియతమవగుచు గోలోకమందు మహిత విరజాస్రవంతి నామంబుతోడ
నీవు ప్రవహించుచునువుగా! నీ చరిత్ర మఖిల కలుషాపహారియై వరలుగాక॥

శోద:

1. గోపాలకృష్ణుడు నల్లన గోకులములో పాలు తెల్లన
కాళిందిలో నీళ్లు చల్లన పాట పాడవే మేగుండె ఝల్లన॥
2. మాచిన్నికృష్ణయ్యలీలలు మంజులమగుమురళి యీలలు
మాకీరశారికల గోలలు మాకు ఆనందవారాశి ఓలలు॥
3. మాముద్దు కృష్ణునిమాటలు మరువరాని తేనె తేటలు
మాపూర్వపుణ్యాల మూటలు మమ్ము దరిజేర్చు తిన్ననిబాటలు॥

పికలు:

రారే సుందరులార రారే॥
చందమామని నోముకుందామె అందరము ఆడుకుందాము॥
బృందావనికి చేరుకుందామె అందాల కృష్ణయ్య మురళివిందాము॥

పిలుడు—శారిక:

ఓలెఓలెపిల్ల ఊసులాడవు
నాకాసిసూడవు ఎందుకె యీకోపం
ఓలెపిల్ల ఏటోనాపాపం॥

ఏటిపిల్లడా సొరవ చెయితియ్
ఎందుకునాతోగొడవా ఎల్లిపో
నీకునాకు ఊసులేటి నిన్నుసూసేదేటి

పిల్లడా నిన్నుసూసేదేటి॥
ఓలెఓలెపిల్ల సిర్రుబుర్రు మంటావు
యెందుకె యీకోపం ఓలెపిల్ల ఏటోనాపాపం॥

నారద:

హరిముకుంద శ్రీ హరిముకుంద శ్రీ హరిముకుంద గోవిందా
సచ్చిదానందా స్వరూపా కోటిసూర్య ప్రదీపా॥
దేవదేవా మహానుభావా
దీన జనైక శరణ్యంత్వమేవా
దివ్య భవ్యప్రభావా కృష్ణ దేహితవ పద సేవా॥

నృత్యగీతము:

నాడెమైన నాయురాలిని మా
గూడేనికి పేరెల్లిన ఆడదానిని నే నాడదానిని
చోడిగాడి తమ్ముడు చినబోడిగాడి
తోటి నేను మూడో మను వెల్లినప్పుడు
ఆడదాన్ని కనక నే నలా యిలా తిప్పుకుంటె
వాడ సవతులంతా నన్నాడిపోసేరు
అప్పుడు కోడెంకట సామికినె కోరెల్లేను॥

కూడెట్టే డెంకట సామి గుడ్డెట్టేను
నాడమైన సరుకు సప్పర నాకెట్టేడు
యీడుజోడు కానప్పుడు ఎన్నెడితేనేమి
ఆ కోడెంకటసామి
ఊ అంటె తప్పు ఆ అంటె తప్పు
అనకపోతె తప్పు మాటినకపోతె తప్పు
తప్పులన్నీ లెక్కడితె, ఒప్పుకుంటానా
అందుకు తప్పుకున్నాను యిప్పుడు ఒప్పుగున్నాను
ఓ నాడెమైన నాయురాల నామాటింటావా
నువ్వు నాతో ఉంటావా॥

ముద్దిస్తానే వద్దు మాటిస్తానే ఊహు ఊ
ముల్లిస్తానే నువ్వు ముసలోడివి
కాదు ముదరోడివి అబ్బె ముతకోడివి
కుర్రోడి పక్కని కూసుంటె సాలు ఓ
ఊసెడితే సాలు కొడతాడె కొట్టనీ
తిడతాడె తిట్టనీ కొట్టినా తిట్టినా
కుర్రోడిసేత నీకేమెరుక తాత॥

రద :-

శ్లో॥ పశ్యామి దేవాంస్తవ దేవదేహే సర్వాంస్తథా భూతవిసేష సఙ్ఘాన్
బ్రహ్మాణమీశం కమలాసనస్థం ఋషీంశ్చ సర్వానురగాంశ్చ దివ్యాన్॥

శ్లో॥ అనేక బాహూదర వక్త్రనేత్రం పశ్యామిత్వాం సర్వతో నన్తరూపం
నాన్తం నమధ్యం నపునస్తదాదిం పశ్యామి విశ్వేశ్వర విశ్వరూప

N. B. విశ్వరూప సందర్శనయోగం

## దండకం:

జ:

శ్రీమానినీ చిత్తచోరా! శుభాకార! శృంగారలీలావతారా! సదాభక్త మందార! సృష్టిస్థితి ప్రక్రియాధార! కారుణ్య రత్నాకరా! శ్రీకరా! వేద వేదాంత విజ్ఞానసారా! సుధాంభోధి కల్లోల డోలావిహారా! మునీంద్రాజ రుద్రాది చిత్తాబ్జ సంచార! మాయాతమోభార దుర్వార సంసారదూరా! నిరాకార! ర్లిప్త! సర్వేశ! సర్వాత్మకా! సచ్చిదానందమూర్తీ! లయాంభోధిలో తొల్లి మత్స్యావతారంబునన్ వేదహర్తన్ దురాత్మున్ నిరోధించి సాధించి తద్ధాతకున్ వేదరాశిం బ్రసాదింపవే దేవదేవా! దయాంభోనిధీ! క్షీరవారాశి దేవాసురుల్ దచ్చుచో కూర్మరూపంబునన్ మందరాగంబు నీ వెత్తవే సర్వ గీర్వాణులున్ మెచ్చగా విశ్వరూపా! వరాహంబువై మున్ హిరణ్యాక్షు శిక్షించి సర్వంసహాదేవి రక్షింపవే భక్తచింతామణీ! నారసింహుండవై నీవు దోషాచరుం ద్రుంచి ప్రహ్లాదు పాలింపవే యోగి బృందంబు లానందముం జెంద లక్ష్మీపతీ! దండివై దండివై రోచ నంద్రోక్కి పాతాళముం జేర్పవే యజ్ఞనేత్రా! హరీ! గర్వ దుర్వారులౌ రాజ కోటిన్ విపాటింప పారుండవై యొప్పవే వాసుదేవా! సుధామూర్తి శ్రీరామ చంద్రుండవై సీతకై రావణుంగూల్పవే యేక ఛత్రంబుగా ధాత్రిపాలింపవే వేద వేద్యా! జగత్పావనంబై బృందావనిన్ రాధికా గోపికా చిత్తపీయూష చోరుండవై బాలగోపాల దేవుండవై దుష్టసంహారమున్ చేయవే తోయజాక్షా! దయా శూన్యులై మానవుల్ భూమికిం భారముంగూర్ప బుద్ధావతారంబు కల్క్యావ తారంబులం దాల్చి ధర్మంబు పాలించు నిన్నెన్న నేనెంతదానన్ భవత్పాద లే నమ్మియున్నాను మన్నింపవే దేవచూడామణీ! దీనరక్షామణీ రా! నమస్తే నమస్తే నమస్తే నమః॥

## టెక్నిషియన్లు

సౌండ్ ఇంజనీర్ : కె. రామచంద్రన్ ...

రికార్డింగ్ : టి. ఆర్. రామచంద్రన్ ...

అసిస్టెంట్లు } సుబ్బరాజు ... శంకర్ ...

ఫొటోగ్రఫీ డైరెక్టరు : పి. యల్. రాయి. ...

కెమెరామెన్ } పి. రామలింగం ... హమీద్ ...

అసిస్టెంటు : మధుసూదన్ ...

ఎడిటింగ్ : యమ్. వి. రాజన్ ...

అసిస్టెంట్లు } రామకృష్ణ ... తిలక్ ...

ఆర్టు : గంగాధరన్ ...

అసిస్టెంటు : కృష్ణమూర్తి ...

స్టూడియో :

### నెప్ట్యూన్ స్టూడియోస్

లిమిటెడ్